
నమస్తే తెలంగాణ
Telangana Today

నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం 02 అక్టోబర్ 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# వెనుకబాటు రూపుమాపి.. ఆర్థిక విధానం రూపొందించి..

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర



**43. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. రాజ్యాంగంలోని 6, 7 షెడ్యూళ్లను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి
2. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణం నిలిపేయాలి
3. ప్రభుత్వరంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజయాన్యంలో నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి
4. తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 90 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి   బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది   డి) 1, 2, 3 సరైనవి

**జవాబు : బి**

**వివరణ – సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు**

- రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములకు వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి. 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపి గిరిజనేతరుల స్వాధీనంలోని గిరిజన భూములన్నీ వెంటనే గిరిజనులకు ఇప్పించాలి
- తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణమే నిలిపివేయాలి. అన్ని రకాల పోలీసు బలగాలను తెలంగాణ గ్రామాల నుంచి తక్షణం వెనక్కి పంపించాలి.
- తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలపై నక్సలైట్లు అనే నెపంతో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.
- ప్రభుత్వ రంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజమాన్యంలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి.

**44. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. తెలంగాణ ప్రాంత ప్రజల సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి పరిచే విధంగా సామాజిక న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆర్థిక విధానాన్ని రూపొందించి అమలు చేయాలి
2. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే విధంగా తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి
3. మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
4. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి   బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది   డి) 1, 2, 3, 4 సరైనవి

**జవాబు : డి**

**వివరణ – సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు**

- తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి.
- తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి
- తెలంగాణలోని అన్ని రకాల పరిశ్రమల్లో, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్లో స్థానికులనే నియమించాలి
- తెలంగాణలో స్వయం ఉపాధి అవకాశాలను చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాలకు దామాషా పద్ధతిపై లైసెన్స్, రుణాలను ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి నేరుగా మంజూరు చేయాలి
- మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
- భాషాభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లో అధికార యంత్రాంగం పరిపాలనా రంగంలో, న్యాయవ్యవస్థలో, మీడియాలో తెలంగాణ ప్రజల భాషను ప్రవేశపెట్టాలి. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి.
- తెలంగాణ ప్రాంతంలోని గిరిజన భాషలను క్రమపద్ధతిలో అభివృద్ధి చేయడానికి, లిపి లేని భాషలకు ప్రత్యేకమైన లిపిని తయారు చేయడానికి గిరిజన కళలను, సంస్కృతిని చరిత్రను ప్రాంతాల వారీగా సమగ్రంగా అధ్యయనం చేసి అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేక బోర్డును నియమించాలి
- తెలంగాణలోని విద్యాసంస్థల్లో బోధిస్తున్న పాఠ్యాంశాల్లో వివిధ సామాజిక వృత్తులకు సంబంధించి నైపుణ్యం, శ్రమపై గౌరవభావం కలిగించే అంశాలను సాంఘికంగా అణిచివేయబడుతున్న పీడిత కులాల చారిత్రక నేపథ్యం, సంస్కృతి, జీవన విధానాన్ని శాస్త్రీయ దృష్టితో, ప్రజాస్వామిక దృక్పథంతో వివరించే అంశాలను చేర్చాలి.
- తెలంగాణ ప్రాంత ప్రజల సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసే విధంగా సామాజిక న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆర్థిక విధానాన్ని రూపొందించి అమలు చేయాలి.

**45. కింది వాక్యాలను పరిశీలించండి.**

1. 1997లో 'ఒక ఓటు–రెండు రాష్ట్రాలు' పొంది అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తెలంగాణ మాటే ఎత్తలేదు
2. జనసభ అవగాహన పత్రంతో ఏకాభిప్రాయం గల సంస్థలతోను, వ్యక్తులతో కలిసి పనిచేయడానికి తెలంగాణ జనసభ సిద్ధంగా ఉందని ప్రకటించింది.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది   బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి   డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ** – 1997లో 'ఒక ఓటు – రెండు రాష్ట్రాలు' పొంది అధికారంలోకి వచ్చిన బీజేపీ తెలంగాణ మాట మరిచింది. అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేస్తే తప్ప తెలంగాణ రాష్ట్రం ఏర్పరచలేమని ప్రకటించింది. ఈ కుట్రను తెలంగాణకు చేసిన ద్రోహం అని అవగాహన పత్రంలో తెలిపారు. జనసభ అవగాహన పత్రంతో ఏకాభిప్రాయం ఉన్న సంస్థలతో, వ్యక్తులతో కలిసి పని చేయడానికి తెలంగాణ జనసభ సిద్ధంగా ఉందని ప్రకటించింది.

**46. కింది వాటిలో సరైన వాక్యాలు గుర్తించండి.**

వాదన (ఎ) – తెలంగాణ రచయితల వేదికను 2001, అక్టోబర్ 14న సిద్దిపేటలో స్థాపించారు
కారణం (ఆర్) – తెలంగాణ సాహిత్య అస్తిత్వాన్ని పునరుజ్జీవింపచేయాల్సిన ఆవశ్యకత ఉందని భావించిన తెలంగాణ రచయితలు మరుగున పడుతున్న తెలంగాణ సాహిత్య సంస్కృతిని పరిశోధించి వెలికి తీయాలన్న లక్ష్యం కోసం

ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు : ఎ**

**వివరణ :** తెలంగాణ రచయితల వేదిక – 2001, అక్టోబర్ 14

- సీమాంధ్రుల పాలనలో కనుమరుగవుతున్న తెలంగాణ సాహిత్య అస్తిత్వాన్ని పునరుజ్జీవింపచేయాల్సిన ఆవశ్యకత ఉందని భావించిన తెలంగాణ రచయితలు మరుగున పడుతున్న తెలంగాణ సాహిత్య సంస్కృతిని పరిశోధించి వెలికి తీయాలన్న లక్ష్యంతో తెలంగాణ రచయితల వేదికను 2001, అక్టోబర్ 14న సిద్దిపేటలో స్థాపించారు. తెలంగాణ రచయితల వేదిక కరీంగర్‌లో(2002)లో జరిగిన ఎన్నికల్లో నందిని సిధారెడ్డి అధ్యక్షులుగా, వేణు సంకోజు కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రస్తుతం జూకంటి జగన్నాథం అధ్యక్షులుగా జూలూరి గౌరీశంకర్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రచయితల వేదిక కొనసాగుతుంది.

**లక్ష్యాలు – ఆశయాలు**

1. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని పునరుద్ధరించడం
2. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షకు గురికాకుండా చూడటం
3. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, తెలంగాణ వాదాన్ని ప్రచారం చేయడం

**47. కింది వాటిలో సరైన వాక్యాలు గుర్తించండి.**

వాదన (ఎ) : 2006, సెప్టెంబర్ 28న తెలంగాణ సంఘర్షణ సమితి ఏర్పడింది
కారణం (ఆర్) : భౌగోళిక తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలి అనే నినాదం

ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

**జవాబు : బి**

**వివరణ :** భౌగోళిక తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలి అనే నినాదంతో బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో 2006, సెప్టెంబర్ 28న తెలంగాణ సంఘర్షణ సమితి ఏర్పడింది.

**48. 9 రోజులపాటు సాగే బతుకమ్మ పండుగకు ఒక్కోరోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంది**

1. మొదటి మూడు రోజులు గౌరీదేవి (సౌభాగ్యం ఇస్తుంది)
2. తర్వాతి మూడు రోజులు లక్ష్మీ దేవి (సిరి సంపదలు ఇస్తుంది)
3. చివరి మూడు రోజులు సరస్వతీ దేవిని పూజిస్తారు (జ్ఞానాన్ని ఇస్తుంది)

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి   బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది   డి) 1, 2, 3 సరైనవే

**జవాబు : డి**

**వివరణ – బతుకమ్మను కీర్తిస్తూ పాటలు పాడేవారు**

- శ్రేష్ఠమైనది 'గుమ్మడి పువ్వు'. తంగెడు, గునుగు, బందిపూలు, చామంతిపూలు, తామర, కట్లపువ్వు, దోసపువ్వుతో చేసిన గౌరీ మాతను పెట్టి చుట్టూ దీపాలతో అలంకరిస్తారు. శివుని భార్య పార్వతీ దేవికి మరోపేరు – గౌరమ్మ (కాబట్టి మొదటి రోజు శివాలయంలో బతుకమ్మ ఆడుతారు). ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి మహర్నవమి వరకు 9 రోజులు ఈ పండుగ జరుగుతుంది.
- 9 రోజులు సాగే ఈ బతుకమ్మ పండుగకు ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంది. బతుకమ్మ పండుగల్లో పెద్ద బతుకమ్మ సద్దుల బతుకమ్మ.



బతుకమ్మ పండుగలో ప్రధానాంశాలు – పువ్వులు, నీరు, ప్రకృతి బతుకమ్మకు తంగేడు పువ్వు ప్రధానమైనది. పూలలో కేసరాలు పసుపు గౌరమ్మకు ప్రతీక. బతుకమ్మను బీర పువ్వు, గడ్డిపువ్వుతో తయారుచేసి పసుపుతో బతుకమ్మను అలంకరించి, నైవేద్యంగా నువ్వులు, నూకలు సమర్పిస్తారు.

- 1వ రోజు – ఎంగిలిపూల బతుకమ్మ – నువ్వులు
- 2వ రోజు – అటుకుల బతుకమ్మ – ఉడకబెట్టిన పప్పు, బెల్లం, అటుకులు
- 3వ రోజు – ముద్దపప్పు బతుకమ్మ – తడి బియ్యం, పాలు, బెల్లం, ముద్దపప్పు
- 4వ రోజు – నానబియ్యం బతుకమ్మ – తడి బియ్యం, పాలు, బెల్లం
- 5వ రోజు – అట్ల బతుకమ్మ – అట్లు
- 6వ రోజు – అలిగిన బతుకమ్మ – అర్రెం (బతుకమ్మ ఆడరు)
- 7వ రోజు – వేపకాయల బతుకమ్మ – బియ్యపు పిండిని వేపపండ్ల ఆకారంలో చేస్తారు
- 8వ రోజు – వెన్నముద్దల బతుకమ్మ – వెన్న, నువ్వులు, బెల్లం
- 9వ రోజు – సద్దుల బతుకమ్మ – పెరుగన్నం, చింతపండు, చిత్రాన్నం, నిమ్మకాల చిత్రాన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం
- 9వ రోజు బతుకమ్మను మహిళలు ఆడిన తరువాత చెరువుల్లో లేదా వాగులో నిమజ్జనం చేస్తారు. ఈ నిమజ్జనం తర్వాత పల్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు ఇస్తినమ్మ వాయినం పుచ్చుకుంటినమ్మ వాయినం అంటూ వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మలిముద్దలు తయారు చేస్తారు. తర్వాత ఇంటి నుంచి తెచ్చిన పెరుగన్నం, సత్తు పిండిలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని తింటారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



విద్య, ఉద్యోగ సమాచారం

## హెచ్‌ఏఎల్‌లో ఖాళీలు..

**హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) కు చెందిన రోటరీ వింగ్ అకాడమీ (ఆర్‌డబ్ల్యూఏ) హెలికాప్టర్ డివిజన్ బెంగళూరు ఒప్పంద ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** ఫ్లైయింగ్ ఇన్‌స్ట్రక్టర్స్, టెక్నికల్ ట్రేడ్స్‌మ్యాన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ/ఎంబీఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయోపరిమితి:** 65 ఏళ్లు మించ కూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 12
- **వెబ్‌సైట్:** www.hal-india.co.in

## ఏఐఐఎస్‌హెచ్‌లో...

**మైసూరులోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ (ఏఐఐఎస్‌హెచ్)లో డైరెక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 22
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** ఆడియాలజీ, స్పీచ్–లాంగ్వేజ్ పాథాలజీ, స్పీచ్ సైన్సెస్, క్లినికల్ సైకాలజీ, ఈఎన్‌టీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ప్రకటన వెలువడిన 45 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలి.
- **వెబ్‌సైట్:** https:aiishmysore.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ ప్రత్యేకం : ఎకానమీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేవర వివాహ ఆచారం ఏ గిరిజన తెగలో ఉంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
ప్రాక్టీస్ బిట్స్

**సెప్టెంబర్ 29 తరువాయి..**

**171. తెలంగాణ ప్రాంతంలో పెళ్లికాని పిల్లలు నిర్వహించుకునే పండుగ?**
1) బోనాలు   2) బతుకమ్మ
3) బొడ్డెమ్మ   4) ఏదీకాదు

**172. జంట నగరాల్లో జరిగే బోనాల పండుగలో భక్తులు ప్రధానంగా కొలిచే దేవత?**
1) మైసమ్మ   2) పోచమ్మ
3) ఎల్లమ్మ   4) గంగమ్మ

**173. జతపరచండి.**

| బతుకమ్మ | నైవేద్యం |
|---|---|
| 1. ఎంగిలిపూల బతుకమ్మ | ఎ. నువ్వులు, నూకలు |
| 2. ముద్దుపప్పు బతుకమ్మ | బి. తడి బియ్యం, పాలు, బెల్లం |
| 3. అట్ల బతుకమ్మ | సి. అట్లు |
| 4. వేపకాయల బతుకమ్మ | డి. వేపకాయల ఆకారం బియ్యం పిండి |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి   2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి   4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**174. బతుకమ్మ పండుగకు సంబంధించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ
బి. రెండో రోజు అటుకుల బతుకమ్మ
సి. తంగేడు పూలు ఉపయోగించడం
డి. అశ్వయుజ మాసం తొలి రోజు ప్రారంభమవుతుంది
1) ఎ, బి, సి   2) ఎ, సి
3) ఎ, బి   4) బి, డి

**175. మేడారం జాతర తర్వాత గొల్లగట్టు జాతర ప్రసిద్ధి చెందింది. దీనికి సంబంధించి వాస్తవ అంశం?**
ఎ. దీన్ని పెద్దగట్టు జాతర అని కూడా అంటారు
బి. నల్లగొండ జిల్లా సూర్యాపేట సమీపంలోని దురజ్‌పల్లిలో ఉంది
సి. ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి
1) ఎ   2) ఎ, బి
3) బి, సి   4) ఎ, బి, సి

**176. జతపరచండి.**

| | |
|---|---|
| 1. వరంగల్ జిల్లా ప్రసిద్ధ నృత్యం | ఎ. బేతాళ నృత్యం |
| 2. నిజామాబాద్ జిల్లాలో పుట్టిన కళ | బి. గుస్సాడీ |
| 3. దీపావళికి ప్రదర్శించే నృత్యం | సి. చిందు భాగవతం |
| 4. దసరాలో ప్రదర్శించే నృత్యం | డి. పేరిణీ శివతాండవం |

1) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ   2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి   4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**177. 'గండ దీపం' అనేది తెలంగాణలో ఏ జాతరలో ప్రసిద్ధి చెందింది?**
1) గొల్లగట్టు   2) మేడారం
3) ఏడుపాయల   4) నాగోబా

**178. తెలంగాణలో 'సబ్బిరాష్ట్రం' అని ఏ ప్రాంతాన్ని పిలిచేవారు?**
1) వరంగల్   2) కరీంనగర్
3) ఖమ్మం   4) నల్లగొండ

**179. హైదరాబాద్ నగర వాస్తు శిల్పి ఎవరు?**
1) మీర్ మోమిన్ ఆస్త్రాబాదీ
2) షోయబుల్లా ఖాన్
3) మీర్ ఖాసీం అలీ
4) ఎవరూ కాదు

**180. బిద్రి కళకు ప్రసిద్ధి చెందిన ప్రాంతాలు ఏవి?**
ఎ. హైదరాబాద్   బి. బీదర్
సి. గుల్బర్గా
1) ఎ   2) ఎ, సి
3) ఎ, బి   4) ఎ, బి, సి

**181. జతపరచండి.**

| | |
|---|---|
| 1. లంబాడీలు | ఎ. వీరిని సుగాలి అని అంటారు |
| 2. తుడుము | బి. గోండుల నగార వాయిద్యం |
| 3. చెంచులు | సి. తెలంగాణలో మొదటి ఆదిమ గిరిజన తెగ |
| 4. కొండరెడ్లు | డి. పోడు వ్యవసాయం ప్రధాన వృత్తి |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి   2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ   4) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి

**182. ఏ గిరిజన తెగ నాగలిని ఉపయోగించరు?**
1) చెంచులు   2) కోయలు
3) కొండరెడ్లు   4) కోలాములు

**183. దేవర వివాహ ఆచారం ఏ గిరిజన తెగలో ఉంది?**
1) తోటీలు   2) కోలాములు
3) చెంచులు   4) లంబాడీలు

**184. బతుకమ్మ పండుగలో ఎన్నో రోజు బతుకమ్మ ఆడరు?**
1) రెండో రోజు   2) నాలుగో రోజు
3) ఐదో రోజు   4) ఆరవ రోజు

**185. జతపరచండి.**

| | |
|---|---|
| 1. బతుకమ్మ | ఎ. వసంత రుతువుకు ఆహ్వానం పలికే పండుగ |
| 2. బొడ్డెమ్మ | బి. గ్రామ దేవతలను ఆరాధించే పండుగ |
| 3. బోనాలు | సి. పెళ్లి కాని పిల్లల పండుగ |
| 4. హోళి | డి. తల్లుల పండుగ |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి   2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి   4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**186. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1. బతుకమ్మ | ఎ. ఫాల్గుణ పౌర్ణమి |
| 2. హోళి | బి. అశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి |
| 3. ఉగాది | సి. శ్రావణ మాస పౌర్ణమి రోజు |
| 4. రాఖీ | డి. చైత్ర మాసం శుద్ధ పాడ్యమి |

1) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి   2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ   4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**187. తెలంగాణ ప్రజలు మాట్లాడే భాషలో ఎక్కువగా కనిపించే యాస ఏ భాషకు చెందింది?**
1) హిందీ   2) కన్నడం
3) ఉర్దూ   4) మరాఠీ

**188. తెలంగాణలో తొలి దళిత కవిగా మాదిగ మహాయోగిగా ప్రాచుర్యం పొందింది ఎవరు?**
1) కత్తి పద్మారావు   2) బొజ్జా తారకం
3) దున్న ఇద్దాసు   4) ఎవరూ కాదు

**189. హైదరాబాద్ సంస్థానంలో ఉర్దూను రాజ భాషగా చేసిన సంవత్సరం?**
1) 1894   2) 1893
3) 1892   4) 1891

**190. ఏడో నిజాంకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి.**
ఎ. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు అత్యంత పిసినారిగా పేరు ఉంది
బి. ప్రజా సంక్షేమ పథకాలకు ధనం వెచ్చించడలో వెనుకాడేవాడు కాదు
సి. పక్షపాత మతతత్వ ధోరణి ప్రదర్శించేవాడు
**సరైన జవాబును గుర్తించండి.**
1) ఎ, బి   2) ఎ
3) సి   4) ఎ, బి, సి

**191. జతపరచండి.**

| | |
|---|---|
| 1. అక్షరాస్యతలో ముందున్న తెగ | ఎ. పర్ధాన్‌లు |
| 2. మహబూబ్‌నగర్ జిల్లా | బి. చెంచులు అధికం |
| 3. పిట్టల దొర | సి. బుడగ జంగాలు |
| 4. కరీంనగర్ జిల్లా | డి. ఫిలిగ్రీ |

1) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ   2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–సి, 2–ఎ, 3–బి, 4–డి   4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**192. అలంపూర్ దేవాలయం ఏ నది ఎడమ గట్టున ఉంది?**
1) తుంగభద్ర   2) కృష్ణా
3) గోదావరి   4) మూసీ

**193. సరికాని వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. తెలంగాణలో ఇత్తడితో తయారు చేసే కళాఖండాలకు పెంబర్తి గ్రామం ప్రసిద్ధి చెందింది
బి. బిద్రి అనేది ఇనుప ఖనిజాన్ని పోత పోసి అలంకరణ వస్తువులను తయారు చేసే కళ
సి. తెలంగాణలో నాణ్యమైన పట్టు చీరల తయారీకి వరంగల్ జిల్లా ప్రసిద్ధి
1) ఎ   2) బి
3) సి   4) ఎ, బి

**194. బంజారాలు ఏటా శ్రావణ మాసంలో నాట్లు వేసే ముందు జరుపుకొనే పండుగ ఏది?**
1) తీజ్   2) శీత్లాభవాని
3) సదర్   4) రాజుల్ ముండా

**195. సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
ఎ. మొహర్రం పండుగను ముస్లింలలోని షియా మతస్థులు జరుపుకొంటారు
బి. కుతుబ్‌షాహీలు షియా మతస్థులు కాబట్టి ఈ పండుగను ఘనంగా జరిపేవారు
సి. తెలంగాణ ప్రాంతంలో మొహర్రంను హిందూ ముస్లింలు కలిసి జరుపుకొంటారు
1) ఎ   2) బి   3) సి   4) ఎ, బి, సి

**196. జతపరచండి.**

| | |
|---|---|
| 1. తాజ్‌మహల్ ఆఫ్ ద సౌత్ | ఎ. పాయిగా సమాధులు |
| 2. బిర్లా మందిర్ | బి. వేంకటేశ్వర స్వామి ఆలయం |
| 3. ఉజ్జయిని మహంకాళీ ఆలయం | సి. 1815లో నిర్మించారు |
| 4. టోలి మసీదు | డి. 1671లో నిర్మించారు |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి   2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి   4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

**197. అనంతగిరి కొండల్లో ఉన్న ప్రసిద్ధ దేవాలయం?**
1) లక్ష్మీనరసింహ స్వామి ఆలయం
2) వేంకటేశ్వర స్వామి ఆలయం
3) అనంత పద్మనాభ స్వామి ఆలయం
4) ఆంజనేయస్వామి ఆలయం



**198. సరైన వ్యాఖ్యను గుర్తించండి.**
ఎ. నిజాం కాలంలో తెలంగాణ ప్రాంతంలో గ్రామాలకు అధికారులు వచ్చినప్పుడు చేసే ఏర్పాట్లను ప్రజలు 'సరభారహ' అని పిలిచేవారు
బి. నిజాం కాలంలో ఒక బస్తా ధాన్యం అప్పుగా తీసుకుంటే ఆరు నెలల తర్వాత అప్పు ఇచ్చిన వ్యక్తికి ఒకటిన్నర బస్తా ధాన్యం చెల్లించాలి. దీన్నే 'నాగువడ్డీ' అనేవారు
3. నిజాం సొంత భూములను 'సర్ఫేఖాస్' అనే పేరుతో వ్యవహరించేవారు
1) ఎ   2) బి, సి
3) ఎ, బి   4) ఎ, బి, సి

**199. ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనకు సంబంధించి సరికాని వ్యాఖ్య?**
ఎ. 1907లో నాంపల్లి రైల్వే స్టేషన్ నిర్మించారు
బి.1932లో మొదటి రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటు
సి. హైదరాబాద్‌లో వెట్టి చాకిరీని నిషేధించారు
1) ఎ   2) బి   3) సి   4) డి

**200. ప్రతిపాదన ఎ: 1919లో నిజాం ఉస్మాన్ అలీఖాన్ తన ప్రత్యక్ష పాలనను రద్దు చేస్తూ దివాన్ అయిన సర్ అలీ ఇమామ్ అధ్యక్షుడిగా నూతన పాలక మండలిని ఏర్పాటు చేశాడు**
**కారణం ఆర్ :** శాసన వ్యవస్థలో సంస్కరణలపై సూచనలు చేయడానికి ఏడో నిజాం అప్పటి హైకోర్టు న్యాయమూర్తి బాల ముకుంద్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశాడు
1) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి, ఆర్ ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ సరైనది

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 171. 3 | 172. 1 | 173. 1 | 174. 1 |
| 175. 4 | 176. 1 | 177. 1 | 178. 2 |
| 179. 1 | 180. 3 | 181. 1 | 182. 3 |
| 183. 3 | 184. 4 | 185. 2 | 186. 1 |
| 187. 3 | 188. 3 | 189. 4 | 190. 4 |
| 191. 1 | 192. 1 | 193. 3 | 194. 1 |
| 195. 4 | 196. 1 | 197. 3 | 198. 4 |
| 199. 1 | 200. 2 | | |

**సత్యప్రకాశ్**
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్